**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 321 | శుక్రవారం 27-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలి

**ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు**

**పోలీసులే ట్యాప్ చేసి.. వాళ్లే విచారణ చేస్తారా?**

**కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ, జూన్ 26 :** ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించి సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి చాటుకోవాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గురువారం నిజామాబాద్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్యాపింగ్ కేసును సీబీఐకి ఇవ్వాలని పదే పదే కోరారని.. అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రేవంత్ బీఆర్ఎసతో కుమ్మక్కు కాకపోతే ఆ కేసును వెంటనే సీబీఐకి ఇవ్వాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో బీజేపీ తరఫున హైకోర్టులో కేసు వేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులే ఫోన్ ట్యాపింగ్ చేశారని, ఇప్పుడు వారి చేతనే విచారణ ఎలా చేయిస్తారని ప్రశ్నించారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ జిల్లా రైతుల దశాబ్దాల కల అని, కాంగ్రెస్ హయాంలో ఆ డిమాండ్‌ను పట్టించుకోలేదని విమర్శించారు.



# డ్రగ్స్ కట్టడికి ఈగల్..



## యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇకపై ఈగల్..

**ఎక్కడ గంజాయి పండించినా గద్దలా పట్టేస్తాం**

**స్కూళ్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యంపైనా కేసు.. పాఠశాలల్లో మానసిక నిపుణుల్ని నియమించాలి**

**పాత్రలు కాదు... హీరోల కష్టం ఆదర్శం కావాలి.. క్రీడల్లో రాణించే వారికి రాజకీయాల్లో స్పెషల్ కోటా**

**డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సీఎం రేవంత్.. డ్రగ్స్ తీసుకుంటే సినీ ఇండస్ట్రీ నుంచి బహిష్కరణ: దిల్ రాజు**

**హైదరాబాద్, జూన్ 26:** మాదక ద్రవ్యాలు రాష్ట్ర సరిహద్దులు దాటి లోనికి రాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు అవసరమైతే రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లాలని పోలీసులకు చెప్పామన్నారు. కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కట్టడి బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో(టీజీ న్యాబ్)ను ఇక నుంచి ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. విద్యాసంస్థల్లో ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తూ, విక్రయిస్తూ పట్టుబడితే యాజమాన్యాల పైన కూడా కేసులు పెడతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా శిల్పకళా వేదికలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి వచ్చిన వందల మంది విద్యార్థుల్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. "తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన రాష్ట్రం డ్రగ్స్ మహమ్మారికి బలవుతుండటం ఆలోచించాల్సిన విషయం. ఉద్యమాలకు వేదికైన తెలంగాణ ఇప్పుడు గంజాయికి వేదికైతే మనకు అవమానమో కాదో ఆలోచించాలి. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండానే ఈ వేదికపై ఉన్నవారమంతా ఈ స్థాయికి చేరుకున్నాం. రామ్ చరణ్ వాళ్ల నాన్న చిరంజీవి కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. కష్టకాలంలో వ్యసనాలకు బానిసలు కాలేదు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి వర్సిటీల వరకు విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలు అవుతున్నారు" అన్నారు. పంజాబ్, హరియాణా ఒకప్పుడు దేశ రక్షణలో ముందు వరుసలో ఉండేవని, ఇప్పుడు అవి డ్రగ్స్‌తో నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా పేరు తెచ్చుకున్న హైదరాబాద్ డ్రగ్స్‌కు హబ్‌గా మారితే మనమంతా విఫలం అయినట్లేనని వ్యాఖ్యానించారు. "సౌత్ కొరియాలో హైదరాబాద్ జనాభా అంత ఉంటుంది.

**హైదరాబాద్, జూన్ 26: మాదక ద్రవ్యాలు రాష్ట్ర సరిహద్దులు దాటి లోనికి రాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు అవసరమైతే రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లాలని పోలీసులకు చెప్పామన్నారు. కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కట్టడి బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో(టీజీ న్యాబ్)ను ఇక నుంచి ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.**

## భాష ఈ దేశపు ఆత్మ

**వ్యక్తీకరణ మాధ్యమం మాత్రమే కాదు**

**హిందీకి ఏ భాషతోనూ శత్రుత్వం లేదు: అమిత్‌షా**

**స్థానిక భాషల్లో మెడికల్, ఇంజనీరింగ్ కోర్సుల బోధనకు సిద్ధం కండి**

**రాష్ట్ర ప్రభుత్వాలకు అమిత్‌షా సూచన**



**న్యూఢిల్లీ, జూన్ 26:** భాష కేవలం వ్యక్తీకరణ మాధ్యమం కాదని, అది దేశపు ఆత్మ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. భారతీయ భాషలతో హిందీకి మిత్రత్వం ఉన్నదని, అన్ని భాష లూ మిళితమైతేనే దేశ ఆత్మగౌరవాన్ని నిలపడంలో గొప్ప పాత్ర పోషించగలవన్నారు. ఢిల్లీలో అధికార భాషా విభాగం ఏర్పడి యాభై ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో గురువారం అమిత్‌షా పాల్గొన్నారు. భాషల సాయం లేకుండా చరిత్ర, సంస్కృతి ప్రాచుర్యం పొందలేవన్నారు. భారతీయ భాషల ఉన్నతి, అధికార భాష అభివృద్ధికి రానున్నకాలంలో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నట్టు అమిత్‌షా తెలిపారు. కేంద్రం, రాష్ట్రాల్లో పాలనా వ్యవహారాలన్నీ భారతీయ భాషల్లోనే సాగుతున్నాయన్నారు. భాషల మధ్య వైషమ్యంలేదని, విదేశీ భాషలు సహా ఏ భాషకూ హిందీ శత్రువుకాదని పేర్కొన్నారు. మన ఆలోచనల్లో, సంభాషణల్లో మన భాషలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. స్థానిక భాషల్లో మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులను బోధించేలా ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్రాలను కోరారు. యువతకు భారతీయ భాషలను చేరువ చేసే పనిని రానున్నకాలంలో అధికార భాషా విభాగం చేపడుతుందని షా తెలిపారు.

## రాజ్యాంగమే అత్యున్నతమైంది..

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్**



**ముంబై, జూన్ 26:** దేశంలో తనకు భారత రాజ్యాంగమే అత్యున్నతమైనదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు. రాజ్యాంగం కింద మిగిలిన మూడు విభాగాలు పని చేస్తాయని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి ఆయన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను స్థానికులు ఘనంగా సత్కరించారు. అనంతరం జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ.. కొంత మంది పార్లమెంట్ అత్యున్నతమైనదని చెబుతారని.. ఆ తర్వాతే రాజ్యాంగమని పేర్కొంటారన్నారు. కానీ తనకు మాత్రం రాజ్యాంగమే అత్యున్నతమైనదని చెప్పారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కింద శాసన, న్యాయ, కార్యనిర్వహాక వర్గాలు పని చేస్తాయని వివరించారు. వీటిపై నిత్యం చర్చ జరుగుతునే ఉంటుదన్నారు. అయితే పార్లమెంటుకు సవరించే అధికారం ఉందని.. కానీ అది రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణాన్ని మాత్రం మార్చలేమని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలతోపాటు సూత్రాలకు సంరక్షకుడిననే విషయాన్ని న్యాయమూర్తి నిత్యం గుర్తుంచుకోవాలని తెలిపారు. మనకు అధికారం మాత్రమే కాకుండా మనపై బాధ్యత సైతం ఉందన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి సంఘటనలను జస్టిస్ బీఆర్ గవాయ్ గుర్తు చేసుకున్నారు. చిన్నతనంలో తాను ఆర్కిటెక్ట్ కావాలనుకున్నానన్నారు. కానీ తన తండ్రి మాత్రం న్యాయవాది కావాలని.. అందుకోసం న్యాయ శాస్త్రం అభ్యసించాలని సూచించారని చెప్పారు. తన తండ్రి న్యాయవాది కావాలని అనుకున్నారని.. కానీ స్వతంత్ర పోరాటంలో పాల్గొని ఆయన జైలుకు వెళ్లడంతో.. తన తండ్రి కల నెరవేరలేదని ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్ వివరించారు.

## స్థానికం'లో బీసీ రిజర్వేషన్ల పెంపు..

**అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే : కృష్ణయ్య**



**హైదరాబాద్, జూన్ 26:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన అధికారాన్ని వినియోగించుకుని రాష్ట్ర సర్కారు బీసీ రిజర్వేషన్లు పెంచాలన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ కేంద్రంపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెసను డిమాండ్ చేశారు.

## ఐఎస్ఎస్‌లోకి శుభాన్షు

**ఆ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా చరిత్ర**

**ఐఎస్ఎస్‌తో అనుసంధానమైన గ్రేస్**

**కొత్తగా వచ్చిన నలుగురికి స్వాగతం పలికిన ఏడుగురు వ్యోమగాములు**

**త్రివర్ణ పతాకంతోపాటు మీ ప్రేమ కూడా నాతో ఉంది**

**అంతరిక్షం నుంచి భూమి అద్భుతం**

**భారరహిత స్థితిలో అంతా కొత్తగానే..**

**శిశువులా నేర్చుకుంటున్నా**

**వీడియో లింక్ ద్వారా శుభాన్షు శుక్లా**

**న్యూఢిల్లీ, జూన్ 26: భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు గురువారం సాయంత్రం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. వారికి ఐఎస్‌ఎస్‌లోని ఏడుగురు వ్యోమగాములు సాదరంగా స్వాగతం పలికారు. అంతరిక్షం నుంచి భూమిని చూసే అరుదైన అవకాశం తనకు లభించటంపై శుభాన్షు హర్షం వ్యక్తం చేశారు.**



**న్యూఢిల్లీ, జూన్ 26:** భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు గురువారం సాయంత్రం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. వారికి ఐఎస్ఎస్‌లోని ఏడుగురు వ్యోమగాములు సాదరంగా స్వాగతం పలికారు. అంతరిక్షం నుంచి భూమిని చూసే అరుదైన అవకాశం తనకు లభించటంపై శుభాన్షు హర్షం వ్యక్తం చేశారు. తాను ఊహించుకున్న దానికన్నా గొప్పగా ఉందన్నారు. బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయల్దేరిన గ్రేస్.. 28 గంటల అనంతరం గురువారం సాయంత్రం 4.01 గంటలకు ఐఎసఎసను చేరుకుంది. ఆ తర్వాత ఐఎసఎస్‌తో 12 జతల హుక్స్ ద్వారా అనుసంధానమయ్యే ప్రక్రియ మొదలైంది. ఐఎస్ఎస్‌కు గ్రేస్‌కు మధ్య సమాచార, విద్యుత్ లింకులు విజయవంతంగా ఏర్పాటయ్యాయి. దీనికి రెండు గంటల సమయం పట్టింది. గ్రేస్‌లోని వ్యోమగాములు నలుగురు ఐఎసఎసలోకి వెళ్లారు. తద్వారా ఐఎసఎసలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు.

## కాళేశ్వరం రుణాల చెల్లింపుల్లో సర్కారు విఫలం



**ఈనెల 28లోపు రూ.1,320 కోట్లు చెల్లించాలని ఆర్ఈసీ లేఖ**

**రేవంత్.. ఓ అవినీతి చక్రవర్తి: ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్, జూన్ 26:** కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. గురువారం ఆమె తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్(కేఐపీసీఎల్), తెలంగాణ రాష్ట్ర జలవనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీఎసడబ్ల్యూఆర్ఐడీసీఎల్) పేరుతో తీసుకున్న రుణాలకు సంబంధించి రూ.1,393.65 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్ఈసీ) రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని ఆమె వివరించారు. ఈ నెల 28లోపు ఆ బాకాయిలను చెల్లించాలని గడువు విధించిందని, లేని పక్షంలో దివాళా(నిరర్థక రుణం)గా ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించినట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్ర రుణపరపతి, క్రెడిట్ రేటింగ్‌పైనా ప్రతికూల ప్రభావం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం రుణాల పునర్వ్యవస్థీకరణకు చేసిన విజ్ఞప్తిని ఆర్ఈసీ తిరస్కరించిందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకాలను ప్రచురించి, రాష్ట్రమంతటా పంచుతామన్నారు. గురువారం ఆమె తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. "రేవంత్ రెడ్డి కేవలం 18 నెలల్లోనే రూ.2లక్షల కోట్ల అప్పులు తెచ్చి, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి.. కమీషన్లు తీసుకున్నారు. కొత్తగా ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదు. పింఛన్లు పెంచడం లేదు. మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా.. అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లను ఏం చేశారు?" అని ఆమె ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అడవిలో గుట్టలపైకి ట్రెంచ్ పరుగులు

## -పోడు పేరుతో ...రిజర్వ్ ఫారెస్ట్ లో సాగు - మౌనంగా ఫారెస్ట్ అధికారులు...?



**బయ్యారం,తోవ్వ,జూన్ 26.**
మండలంలోని రిజర్వ్ ఫారెస్ట్ పోడు సాగుతో రోజు రోజుకు రిజర్వ్ ఫారెస్ట్ తరిగిపోతోంది. దీంతో పర్యావరణానికి పెను ముప్పుగా వాటిల్లుతుందని పలువురు పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు బయ్యారం చుట్టుపక్కల దట్టమైన అడవి ప్రాంతం గుట్టలతో నిండి ఉండేది.దీనితో వర్షాలు ఈ ప్రాంతంలో సమృద్ధిగా వచ్చి పంటలు బాగా పండేవి. 2005 సంవత్సరంలో పోడు పట్టాల చట్టం రావడంతో ఇదే అదునుగా భావించి రిజర్వ్ ఫారెస్ట్ లో కొంతమంది పోడు పేరుతో అటవీ ప్రాంతాన్ని క్లీన్ చేస్తున్నారు.అనంతర పరిణామాలలో సుమారుగా 2016 వరకు 9,000 మందికి పోడు సాగుదారులకు పోడు పట్టాలు గత ప్రభుత్వాలు మంజూరు చేయడం జరిగింది. నేటికీ పోడు పేరుతో గుట్టలపై ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లో డోజర్ బండ్లతో అడవిని శుభ్రం చేసి సాగుకు ఆమోదయోగ్యంగా పలువురు మలుచుకుంటున్నారు .పోడు సాగు నియంత్రణకు అటవీ అధికారులు ట్రెంచ్ ఏర్పాటు చేసిన కానీ హద్దులు దాటి అటవీలోనికి ప్రవేశించి పోడు పేరుతో అడవి ప్రాంతాన్ని పలువురు తమ రాజకీయ అండదండలతో సాగు చేస్తున్నారు.పోడు పేరుతో ఏజెన్సీ గ్రామాలలో ఒక్కొక్క కుటుంబానికి 50 నుండి 60 ఎకరాలు ఉన్నదంటే ఒకసారి మనం ఇట్లే అర్థం చేసుకోవచ్చు.సాగు భూములు లేనివారు సాగు చేసుకుంటే తప్పేమి కాదు,కానీ దానికి విరుద్ధంగా అటవీ అధికారుల నిర్లక్ష్యంతో రిజర్వ్ ఫారెస్ట్ రోజురోజుకు తరిగిపోతుంది. అదేవిధంగా రిజర్వ్ ఫారెస్ట్ లో ట్రెంచ్ లు గుట్టల పైకి పరుగులు పెడుతూ ఉన్నాయి. ఒకసారి ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ హద్దుగా ట్రెంచ్ నిర్మాణం చేసినా, ట్రెంచ్ హద్దులు దాటి పోడు సాగు చేస్తున్నారు.అడవి పోడుగా మార్చే వారిని అడ్డుకోవలసిన ఫారెస్ట్ అధికారులు మీనామేషాలు లెక్కించడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఈ తంతు కాచనపల్లి బండ్లకుంట,గౌరారం,మోట్లతిమ్మాపురం,కొత్తపేట, ధర్మాపురం,వినోభనగరం,బయ్యారం,కంబాలపల్లి, మిర్యాలపెంట,సాంభతండ,నారాయణ పురం, తీత్రి తండ, మొట్ల తండ తదితర రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దు ప్రాంతాలలో ట్రెంజ్ హద్దులను దాటి పోడు సాగు ఏదేచ్ఛగా కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పోడు నియంత్రణ చేయకుంటే,రాబోయే రోజుల్లో చూడటానికి కూడా ఫారెస్ట్ మిగలదేమో అని సందేహాలు నెలకొన్నాయి.ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి గుట్టల మీద అడవులను నరికి పోడు చెయ్యకుండా అడ్డుకొని అడవి రక్షించాలని పలువురు కోరుకుంటున్నారు.

# బయ్యారం మండలానికి గోదావరి జలాలను అందించాలి

**-పంట కాలువలు శాశ్వత నిర్మాణం చేపట్టాలి**

**-వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా.**




**బయ్యారం,తోవ్వ,జూన్ 26.**
బయ్యారం మండలానికి గోదావరి జలాలను అందించాలని,పంట కాలువలకు శాశ్వత నిర్మాణం చేపట్టాలని వామపక్ష పార్టీలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతు 13వ శతాబ్దంలో కాకతీయులచే నిర్మించబడిన బయ్యారం పెద్ద చెరువు బయ్యారం గార్ల మండలాలలో ప్రత్యక్షంగా,పరోక్షంగా 25 వేల ఎకరాలను సాగు అందిస్తున్న బయ్యారం చెరువుపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు .సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలోని ఏజెన్సీ మైదానం గ్రామాలు అన్నిటికి సాగునీటి సౌకర్యం లభిస్తుంది బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా చేసి దీని నుండి తులారం ప్రాజెక్టుకు నిరంధించడం ద్వారా మైదాన గ్రామాలన్నిటికీ భూములు సస్యశ్యావ ంలమవుతాయి .బయ్యారం చెరువు అలిగేరు నీటిని కూడా మున్నేరు ప్రాజెక్టు ద్వారా పాలేరు తీసుకుపోవడానికి 162 కోట్లు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనుమతులు మంజూరు చేసుకున్నారు.కానీ, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వటానికి ప్రాజెక్ట్ కు ఫారెస్ట్ అధికారుల నుండి సమస్యలు ఉన్నాయని సాకులు చెబుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులకు మన చెరువు నీళ్లనైనా మున్నేరు నుండి నాలుగు కోట్లు ఖర్చుపెట్టి బయ్యారం గార్ల చెరువులకు ఇవ్వటానికి చేతులు రావటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే చెరువు కాలువల మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన తీవ్రతను చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు అంగిరేకుల నాగేశ్వరావు,రామగిరి బిక్షం,సారక శ్రీనివాస్, తుడుం విరభద్రం,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాలకు యువత దూరంగా ఉండాలి

**ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సి పాల్ శ్రీనివాస్**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 26:**
నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఏఎస్ఐ వెంకటరెడ్డి లు అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్స నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్ అని, మత్తు బారి నుంచి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటకు రావడం కష్టమని తెలిపారు. యువత మత్తు సేవించి తమ శరీరాన్ని అనారోగ్యం పాలు చేసుకుం టున్నారన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సమాజపరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుందని, డ్రగ్స్‌కు బానిసైన వారి కోసం ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 14446 కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు మహబూబాద్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేయడంలో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజు, శ్రీనివాస్, బాబు, సతీష్, మహేందర్, నాగేశ్వరావు, సుధాకర్, యాకన్న, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ పోలీస్ సిబ్బంది లింగన్న, సుధీర్, పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్న హైకోర్టు కీలక తీర్పు పట్ల హర్షం

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్**



**బయ్యారం,తోవ్వ,జూన్ 26.**
స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30 వ తేదీ లోపున నిర్వహించాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని,రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు కీలక తీర్పును ఇవ్వడం పట్ల బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.సుమారు 18 మాసాల నుండి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో ఇటు కేంద్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా రాక, గ్రామపంచాయతీ అభివృద్ధికీ రాష్ట్ర ప్రభుత్వ నిధులు సరిపోక,పాలక వర్గాలు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక వసతులు కరువై,గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కోర్టు తీర్పు గౌరవించి త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బయ్యారం బీజేపీ పార్టీ తరపున తుమ్మల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక.

**-తహశీల్దార్ నాగరాజు.**



**బయ్యారం,తోవ్వ,జూన్ 26.**
ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక రవాణా చేసుకొనుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.కావున ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన వారికి చిన్న గూడూరు మండలం నుంచి ఇసుక తెచ్చుకొనుటకు అనుమతులు ఇవ్వబడును, కావున మండలంలోని కార్యదర్శులు అందరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల యొక్క పేర్లతో, ఏఈ హౌసింగ్ యొక్క సంతకంతో, ట్రాక్టర్ నెంబర్లతో తాహశీల్దార్ బయ్యారం ఆఫీస్ కి లెటర్ ఇచ్చిన ఎడల,వారికి చిన్న గూడూరు మండలం నుంచి ఇసుక తోలుకొనుటకు కూపన్ల కొరకు తాహశీల్దార్ చిన్నగూడూరు వారికి లెటర్ ఇవ్వడం జరుగుతుందని కావున పంచాయతీ కార్యదర్శులు అందరూ లబ్ధిదారులకు తెలియజేసి ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొనుటకు అందరికీ అవగాహన కల్పించాలని, ట్రాక్టర్ కిరాయి,ఇసుక లోడింగ్ ఖర్చులు లబ్ధిదారుడే చెల్లించాలని వారు తెలిపారు.

## లిటిఎస్‌సి వి భువనగిరి పార్లమెంటు అధ్యక్షునిగా కోర్రసాగర్ ని నియమించిన... టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి



**తొవ్వ,జూన్ 26.** సంస్థాన్ నారాయణపూర్ :మునుగోడు నియోజకవర్గం లోని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిల భారతీయ న్యాయవాద సంఘటన మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో టిఎస్సి కార్యకర్తలు యాక్టివా పనిచేయాలని సూచించారు ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా విచ్చేసి లోపాలు ఉంటే మీడియా ద్వారా ప్రభుత్వాన్ని తెలియజేసి ప్రజాసేయస్సు కోసం పని చేయాలన్నారు సంస్థన్ నారాయణపురం మండలం రాచకొండ గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు కొర్రసాగర్ ని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం టి ఎస్ సి వి అధ్యక్షునిగా నియమిస్తున్నామని ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. కోర్రసాగర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతోనాకు బాధ్యత టీఎస్ సీపీ బాధ్యతలు చెప్పిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం రాబోయే రోజుల్లో సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య రాష్ట్ర స్థాయి నాయకులు నక్క రాజు, అనుముల శ్రీరామ్,ముషం చంద్రశేఖర్, ఈసం రామకృష్ణ, సింగం కృష్ణ, దువ్వ నవీన్, ఉప్పలపల్లి బాలకృష్ణ, స్టేట్ మీడియా కోఆర్డినేటర్, నరసింహ, గణేష్, అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు

# పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వండి సారూ...?

**నారాయణపురం గ్రామ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి**

**రైతుల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట వంటావార్పు**

**ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని రైతుల డిమాండ్**




తహసిల్దార్ జి.వివేక్ కి వినతి పత్రం అందజేత.

**తొవ్వ,కేసముద్రం,జూన్ 26:** మా భూములకు మాకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వండి సారు అంటూ కేసముద్రం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నారాయణ పురం గ్రామ రైతులకు పట్టాలు ఇవ్వాలని రైతుల ఆద్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ తాము గత 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న 1827 ఎకరాల భూములను 2017లో గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా అటవీ భూములుగా పేర్కొంటూ పట్టాలు రద్దు చేసిందని 1959 సంవత్సరంలోని 2384 జీవో నెంబర్ ప్రకారం నారాయణపురం గ్రామంలోని భూములను 2021 ,ఫిబ్రవరిలో రెవెన్యూ పట్టా భూములుగా తేల్చింది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో జూన్ 2021 లో ఎంజాయ్మెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1,633 ఎకరాలు సాగుభూమిగా తెల్చి ఇందులో 633 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీ చేసి రైతు పేరు తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించారని కానీ గ్రామంలో మిగిలిన 1,000 ఎకరాల్లో 600 మంది రైతుల భూములను ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్న అధికారులు కాలయాపన చేస్తూ పాస్ పుస్తకాల జారీ విషయాన్ని పట్టించుకోవడం లేదని, అలానే తహసిల్దార్ కార్యాలయం లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిశీలించి మా గ్రామ భూ సమస్యను పరిష్కరించాలన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చేలా కృషి చేయాలని తహసిల్దార్ జి. వివేక్ కుమార్ కి వినతి పత్రం అందజేసి తక్షణమే మా గ్రామ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిచో రైతులందరం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నూతన భూభారతి చట్టంలో తమ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని..దేశానికి అన్నం పెట్టే రైతన్న అనాధగా మారే పరిస్థితి ఎదుర్కొంటుందని మా గ్రామ రైతులకు ఎనిమిదేళ్లుగా పట్టాదారు పాస్ పుస్తకాలు లేక దాదాపు 600 మంది రైతులకు పంట రుణాలు, రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా, ఇతర ప్రభుత్వం పథకాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, మిరియాల యాకుబ్ రెడ్డి, కొయ్యగూరి రాంరెడ్డి ,జాటోత్ వెంకన్న, బానోత్ భాష గుగులోత్ లక్ పతి, బానోత్ శంకర్ , ధరంసోత్ శ్రీను , దారావత్ వీరన్న, ధరావత్ మాత్రు,ఈ జాటోత్ రమేష్, గుగులోత్ శంకర్,ఇస్లావత్ సురేష్, గుగులోతు వెంకన్న, ధారావత్ బీమా, ధారావత్ దేవా ,ధారావత్ రమేష్, జాటోత్ సరిత, బానోత్ రంగమ్మ, బానోత్ కమల, ధరావత్ కాంసల్య, ధరావత్ కమలమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**డ్రగ్స్ వాడే వారిని తరిమికొట్టాలి - యువత ఉపాధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి**




**తొవ్వ,జూన్ 26. నల్గొండ:**నల్లగొండ పట్టణంలోజిల్లా పోలీసు శాఖ, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీర్యాలీని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డిపాల్గొన్న జెసి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థిని, విద్యార్థులచే ప్రతిజ్ఞభవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్ జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ఎన్ జి కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు ర్యాలీ క్లాక్ టవర్ చేరుకున్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని ,ఇందులో భాగంగా నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామన్నారు. త్వరలోనే సిఎం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభిస్తామని వెల్లడించారు. డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని,20 ఏండ్ల వరకు చదువు,స్పోర్ట్స్,యోగపై దృష్టిపెట్టాలని ,కోరారు.విద్యార్థులు,యువత సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సూచించారు. అవసరమైతేనే ఫోన్ వాడాలని,చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలని పేర్కొన్నారు. ప్రకాశం బజార్ లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామని ,డిజిటల్ తరగతులతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులకు ఎం కావాలన్న ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ,మంత్రిగా సహకారం అందిస్తానని స్పష్టం చేశారు డ్రగ్స్ కువ్యతిరేకంగా చురుకుగా ఉండాలని తెలిపారు. హైద్రాబాద్ లో డ్రగ్స్ పై కఠిన చర్యలుతీసు కొంటున్నామని, ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారుడ్రగ్స్ వాడే వారిపై ఉక్కు పాదం మోపుతున్నామని స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారుజిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ మిషన్ పరివర్తన కింద వారం రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని ,డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వా ములు కావాలని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100 కు ఫోన్ చేయాలని ,డ్రగ్స్ వల్ల కుటుంబాలే నాశనం అవుతాయని అన్నారు.నల్గొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని పిలుపునిచ్చారు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలోఅందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడడం చట్టరీత్య నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దనికోరారుఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డీఈఓ బిక్షపతి,నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, డి.డబ్ల్యుఓ కృష్ణవేణి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరీ రమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డినల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి, ఎస్ పి కార్యక్రమంలో పాల్గొన్న వారితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు

# డాక్టర్లు లేక దర్శనమిస్తున్న కాలి కుర్చీలు

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జూన్ 26**

పేరుకేమో ఆయుర్వేదిక వైద్యశాల డాక్టర్ , మరియు సిబ్బంది మాత్రం వేరే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ అన్నారు. వలిగొండ మండలంలోని వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేదిక కేంద్రాన్ని కేటాయించడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న టువంటి డాక్టర్ సబిత , ఫార్మసిస్ట్ రేణుక, అటెండర్ అబ్దుల్ అక్రమ్ లను భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి డిప్యూటేషన్ పైన పంపించడం జరిగిందని తెలిపారు. ముగ్గురికి ముగ్గురు వర్కట్పల్లి ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది గా నమోదవుతూ వేరే మండలంలోని ఆరోగ్య కేంద్రంలో పనిచేయడం చాలా దారుణం. వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేదిక కేంద్రానికి విచ్చేసిన రోగులకు డాక్టర్లు, సిబ్బంది లేక తెరుచుకొని డోర్లు,ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ పనిచేసే పైన తెలిపిన సిబ్బంది ఆర్ ఎం స్థాయిలో రికమండేషన్ చేయించుకొని వేరే మండలానికి డిప్టేషన్ పైన వెళ్లడం జరిగిందని సంబంధిత ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వారి ద్వారా సమాచారం తెలుసుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పేద ప్రజలకు ఆయుర్వేదిక వైద్యం సులవతరం చేయడం కోసం ఎంపిక చేయబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆయుర్వేదిక కేంద్రాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇక్కడ ఉద్యోగం పొంది, వేరే మండలంలో డీప్టేషన్ పైన పనిచేయడం సరికాదని వారు మీడియా ద్వారా డిఎంహెచ్ఓ కి తెలియజేయడం జరిగింది. తక్షణమే డీఎంహెచ్వో స్పందించి డిప్టేషన్ పైన వెళ్లి నటువంటి ఉద్యోగులను తిరిగి పోస్టింగ్ ఉన్న చోటికి పంపించాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ, మరియు గ్రామ శాఖల ఆధ్వర్యంలో డీఎంహెచ్వో కార్యాలయం



ముట్టడి చేస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకుంటే కలెక్టర్ కార్యాలయం ముందట ధర్నా చేస్తామని వారు పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి గారు, మాజీ మండలాధ్యక్షుడు నాగవెల్లి సుధాకర్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్ గారు, బూత్ అధ్యక్షులు రాజేశ్వర చారి, శ్రీశైలం, కార్యకర్తలు స్వామి, కుమారస్వామి, సాగర్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్రంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు వినతి**




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 26**

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్యలు పరిష్కరించి మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని రామన్నపేట ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల ల పెంటయ్య మాట్లాడుతూ ఆసుపత్రిలో 22 మంది డాక్టర్లకు కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ గా ఉండడం వచ్చే డాక్టర్లు కూడా సకాలంలో రాకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రసవాలు కూడా సరిగ్గా జరగడం లేదని అన్నారు. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులుడి రోగులపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో ప్రకటించిన మాదిరిగా 100పడకలుగా మార్చి నూతన భవనానికి నిధులు కేటాయించి సమస్య పరిష్కారం చేయాలన్నారు. ఆస్పత్రి నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలని, వెంటనే గైనకాలజిస్టును స్థానికంగా ఉండే విధంగా,కాన్పుల సంఖ్య పెరిగే విధంగా చూడాలని, పేదల వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయ భాస్కర్,బావండ్లపల్లి బాలరాజు,గొరిగె సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం ,గుండాల నరేష్,గుండాల ప్రసాద్,బావండ్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కిరాణం అండ్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం

# జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**తొవ్వ,, ప్రతినిధి, చెన్నారావుపేట, జూన్ 26:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ - వెంకట్ లు నూతనంగా వారాహి కిరాణం అండ్ జనరల్ స్టోర్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన వారు వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్



చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా నాయకులు వావిల్ల ప్రసాద్, బండి వెంకట్, నర్సంపేట మండల ఉపాధ్యక్షులు భేతి విశ్వబంధు(భాస్కర్), పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిటీ ఎంప్లాయిస్ ఆర్టిజన్ యూనియన్

## రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చింత ఎల్లయ్య

**తొవ్వ.జూన్ 26. నల్గొండ:**



టీఎస్ ట్రాన్స్కో ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్.132 కె వి ఎస్ ఎస్ నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలం గణేష్ పహాడ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ గా జాయిన్ కావడం జరిగినది 2013 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా కరెంట్ డిపార్ట్మెంట్ల నుండి పార్టిసిపేట్ అయి తెలంగాణ కొరకు అమరవీరుల వెయ్యి మంది స్ఫూర్తితో మిలియన్ మార్చ్ ట్యాంక్ బండు నుండి భారీగా ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు మిట్ కాంపౌండ్ లో భారీ బహిరంగ సభతో ఉద్యమం ఎగిసి పడినది కరెంటు డిపార్ట్మెంట్2017 వ సంవత్సరంలో కార్మికుల కోసం17 రోజులు రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా చేపట్టి సమ్మెలో పాల్గొని రాష్ట్రం మొత్తం అర్హతలు ఉన్న వారందరినీ నల్గొండ నుండి చింత ఎల్లయ్య సారథ్యం వహించడం జరిగి విజయవంతం చేయడం జరిగినది.2017.2018. కాంట్రాక్టర్లను విజిలెన్స్ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిప్పడం జరిగినది.. 23,000 మంది కార్మికుల కొరకు.2022సొంత బ్యానర్ నిర్మాణం బహుజన విద్యుత్ సిటీ ఎంప్లాయిస్ ఆర్టిజన్ యూనియన్ ఆర్ఎన్ 541 స్థాపించడం జరిగినది యూనియన్ కు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సారథ్యం చేయడం జరుగుతున్నది

## రైతులను మోసం చేసినందుకు

## సంబరాలు చేసుకుంటున్నారా రేవంత్ రెడ్డి?

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 26**

రైతులను మోసం చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా రేవంత్ రెడ్డి అని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు, గురువారం నాడు రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామ మహిళలతో ఆయన మాట్లాడారు, కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోయామని, తులం బంగారం ఊసే లేదని వారు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తితో తమ గోడును వెళ్లబోసుకున్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ సర్కార్ రైతు సంబరాల పేరిట హడావుడి చేస్తోందని చిరుమర్తి ఫైర్ అయ్యారు, రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాల అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు, రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టుబడి సాయంగా కేసీఆర్ గారు ప్రారంభించిన పథకం ద్వారా గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి సారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 7500 కాకుండా 5000 ఇచ్చి, రెండో విడతా పూర్తిగా ఎగ్గొట్టి,మూడో పంటకు 4 ఎకరాల పైన ఉన్న రైతులందరికీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? అంటూ ఆయన ప్రశ్నించారు, సగం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా? అన్ని రకాల వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకు అని మాటమార్చి బోనస్ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా అంటూ ఫైర్ అయ్యారు, రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయకుండా రైతు నడ్డి విరించిందని ఆవేదన వ్యక్తం చేశారు, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నారన్న విషయం రైతులకు స్పష్టంగా అర్థం అయ్యే రైతు సంబరాల్లో రైతులెవ్వరు పాల్గొనటం లేదన్నారు, ఇది ఎన్నికల స్టంట్ గానే రైతులు చూస్తున్నారనీ, ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## జాటోత్ హుస్సేన్ నాయక్‌కు ధన్యవాదాలు

## తెలిపిన వరంగల్ జిల్లా వాసులు.



**తొవ్వ, ప్రతినిధి,ఖానాపూర్, జూన్,26:** ఖానాపురం మండలంలోని పోచారం గ్రామంలో గల 1/1 లో గల 1000 ఎకరాల భూమిని గత 14 సంవత్సరాలుగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పోడు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు భూమి మాదంటూ ట్రెంచ్ తీశారని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలవడం జరిగింది. హుస్సేన్ నాయక్ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు నోటీస్ జారీ చేశారు. అందువల్ల పోడు రైతులు, రెవెన్యూ మరియు ఫారెస్ట్ అధికారుల సమక్షంలో జాయింట్ సర్వే నిర్వహించారు. సర్వే జరిగి రెండు నెలలు గడిచినా సర్వే రిపోర్ట్ ఇవ్వనందుకు మళ్లీ జాటోత్ హుస్సేన్ నాయక్ కి పోడు రైతులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జ్ మద్దిశెట్టి సామేలు, రాజులపాటి ఐలయ్య, పొనక రాందాస్, ధనసరి సారమ్మ, పూనెం సూరయ్య, ఓరుగంటి రమేష్ మరియు 14 గ్రామాల రైతులు పాల్గొన్నారు.14 గ్రామాల ప్రజలందరూ కూడా జాటోత్ హుస్సేన్ నాయక్ కి, మద్దిశెట్టి సామేలు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మెడికల్ క్యాంపును నిర్వహించిన డాక్టర్ .జ్యోతి

## పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ

తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, జూన్,26:



బుధరావుపేట సబ్ సెంటర్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ వజీనేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు చేసి సాధారణ జలుబు, దగ్గు, స్కిన్, ఎలర్జీ ఇతర ఆరోగ్య సమస్యలకు మందు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున ఈ సీజన్లో సాధారణంగా జలుబు, దగ్గు, జ్వరం ఎలర్జీ మరియు వాంతులు విరేచనాలు వచ్చే అవకాశం ఉం టుంది .కావున జాగ్రత్తగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత మరియు ప్రతిరోజుతినే ము ందు తిన్న తర్వాత బాత్రూం యూస్ చేసిన తర్వాత సబ్బుతో హ్యాండ్ వాష్ చేసుకోవాలని, పొడి దుస్తులను ధరించాలని చెప్పారు. అపరిశుభ్రత వల్ల దోమలు, ఈగలు చేరుతాయని వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని తగిన జాగ్రత్తలు పాటిం చాలని విద్యార్థులకు ఆరోగ్య విద్య బోధించారు. ముఖ్యంగా దోమల వల్ల మలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా, ఫైలేరియా మెదడు వాపు లాంటి వ్యాధులు వస్తాయి, కాబట్టి ఆ పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని ఆహారం, నీరు కలుషితం వల్ల టైఫాయిడ్ ,జాండీస్ వాంతులు విరేచనాలు వస్తాయని వేడి వేడిఆహారం,పరిశు భ్రమైన నీరు, తీసుకోవడం వల్ల మరియు వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత వలన ఎలాంటి వ్యాధులు దరిచేరవని తెలియజేశారు. తరువాత విద్యార్థుల మెస్సు,వంట రూమ్ కూరగాయలు రూమ్వాటర్, ఫిల్టర్ పరిసరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ామోదర్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ లుభాస్కర్, జ్యోతి ఆశా జ్యోతి మరియు పాఠశాలజిప్రిన్సిపాల్ జయశ్రీ,నర్సింగ్ ఆఫీసర్ శిరీష సిక్ లీడర్స్ పల్లవి, అక్షయ, రిషిత అక్షిత ,నందిత మొదలగువారుపాల్గొన్నారు.

# జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి : జూన్ 26

కేంద్రంలో అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని జులై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం రోజున జూలై 9 జరిగేసమ్మె నోటీసులను వివిధ శాఖ అధికారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ మూడోసారి అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాడు కార్మికుల తాను ప్రాణాలను అర్పించి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ పేరుతో మారుస్తూ కార్మికుల గొంతు కోసే నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చిందని ఈ లేబర్ కోడ్ ల వల్ల కార్మికులుశ్రమకు తగ్గ వేతనం అడిగే హక్కును కోల్పోతున్నారు అంతేకాకుండా కార్మికులు ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న పనిగంటల విధానాన్ని మారుస్తూ 8 గంటల నుండి 12 గంటలకు పెంచుతుంది దీనివల్ల కార్మికుల శ్రమ దోపిడి కి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం మెడల్ వంచాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామప ంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్



మండల అధ్యక్షులు కొండే నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి ఎల్లమయ్యా మండల నాయకులు మధు, లింగస్వామి, స్వామి, లలిత, రేణుక, శ్రీను, సత్తయ్య, రాములు, అంజయ్య పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి జరిగితే సహించేది లేదు

**వచ్చే వారం లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ - ప్రజల కు మరింత పారదర్శకత తో పాలనా**

**త్వరలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**



మహబూబాబాద్ బ్యూరో జూన్ 26. ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఎటువంటి అవినీతి కి పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని దీనికోసం స్వయంగా నాకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని, దీనికోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు భారీ అవినీతి జరిగిందని ఉన్నవారికే ఇచ్చారని ప్రజా ప్రభుత్వంలో అలా జరగకుండానే ప్రతి పేదవారికి నిజమైన లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయం తో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక చేయడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరైనా లంచం అడిగిన అవినీతికి పాల్పడిన సహించేది లేదని వారిపై క్రిమినల్ కేసులు పెట్టడానికి వెనుకకు పోమని హెచ్చరించారు. అదేవిధంగా మహబూబాబాద్ మున్సిపాలిటీకి 50 కోట్లు కేసముద్రం మున్సిపాలిటీకి 100 కోట్లు నిధులు మంజూరు జరిగాయని వాటికీ సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తో శంకుస్థాపనలు ఏర్పాటు చేసుకుంటామని అదే విధంగా కేసముద్రం మున్సిపాలిటీలో అండర్ బ్రిడ్జ్ రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ కార్యక్రమాల్ని శంకుస్థాపన చేసుకుంటామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేశాక విద్యుత్ సమస్యలను తీర్చుకోవడానికి 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా బేథొల్ భజన తండా నుంచి సోమ్లా తండా వరకు రోడ్డు ఏర్పాటు చేసుకుంటున్నా మన్నారు . మహబూబాబాద్ మున్సిపాలిటీ లో పలు వార్డులో అంతర్గత రోడ్ల నిర్మాణం చేసుకుందామని అన్నారు

**నా పేరు చెప్పి దందా చేస్తే కఠిన చర్యలు...**

తన పేరు చెప్పి కొంతమంది దళారులు దందా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని ఎవరు అలా ప్రయత్నం చేసిన వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు ఎవరైనా అలా పాల్పడితే తనకు వెంటనే టోల్ ఫ్రీ ద్వారా ఫిర్యాదు చేయండి అని సూచించారు. ప్రజలు విశ్వసించి ఒక్క రూపాయి తీసుకోకుండా తనను ఎమ్మెల్యేగా ఓట్లు వేసి గెలిపించినందుకు వారికి రుణం తీర్చుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి. జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్, ఎండి ముస్తఫా. నాయుడు. లక్ష్మీనా రాయణ. . మల్లయ్య. పోతురాజు నారాయణ లాకావత్ పద్మ. దేవి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకెన్

తొవ్వ , మహబూబాబాద్, జూన్, 26

డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ...జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకెన్ పిలుపునిచ్చారు గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరిం చుకొని జిల్లా కోర్ట్, ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి పాల్గొని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ ఎం.ఆర్.ఓ ఆఫీసు నుండి మీదుగా నెహ్రూ చౌరస్తా కోర్ట్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్వి నియోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు చెబుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాల భారీన పడినట్లయితే మళ్లీ వెనక్కు రాలేరని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకునే చర్యలతోనే మత్తు పదార్థాల నియంత్రణకు వీలు కలుగుతు ందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులతో నిరంతరం వారి అభిప్రా యాలను తెలుసుకోవాలని, వారి అలవాట్లను గమనిం చాలన్నారు. ప్రస్తుత సమాజంలో అందరూ బిజీగానే ఉంటున్నారని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజు మాట్లాడుతూ వారికి ఉన్న ఇష్టాలను తెలుసుకోవాలని ఏం చేయాలనుకుంటున్నారనే విషయాలను తెలుసుకుని సకారాత్మక ఆలోచనా దృక్పథంతో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పిల్లలతో మాట్లాడటం ద్వారా ఇష్టాలు,లక్ష్యాలు తెలుస్తాయని , ఒకవేళ మంచికి భిన్నమైన ఆలోచనలు ఉన్నట్లయితే వాటిని ఆపే అవకాశం లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రు లతోనే సమాజంలో మార్పు కు పునాది వేయగలుగు



తామన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఎంతో ముఖ్యమైనది అన్నారు. ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు, పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ పై అవగాహన పొందాలని తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు. ఈ సందర్భంగా ప్లెడ్జ్ వాల్ పై డ్రగ్స్ నియంత్రణ కై సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ధనమ్మ, అడిషనల్ ఎస్పీ తిరుపతి రావు, ఎక్సైజ్ అధికారి కిరణ్, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మెన్ నాగావాణి, సఖీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీల స్వామి యాదవ్ దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 26

రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన నీల స్వామి యాదవ్ యాదవ సంఘం అధ్యక్షులు మరణించడం జరిగింది. గురువారం వారి యొక్క దశదినకర్మ కార్యక్రమమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం ,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,ఎండి ఆమీర్, జిల్లా నాయకులు ఎస్.కె చాంద్ , యువజన విభాగం మండల అధ్యక్షులు బత్తుల వెంకన్న, ఉప సర్పంచ్ బత్తిని మహేష్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు ముక్కామల సత్తయ్య, మారోజు అనంత చారి, పులిపలుపుల వీరస్వామి, ఆవుల శ్రీధర్ ,ఆవుల లక్ష్మీనారాయణ, కొమ్ము మచ్చ గిరి ,పావురాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా వక్కాల శ్యాంసుందర్



తొర్రూరు మున్సిపల్ కమిషనర్ గా వక్కాల శ్యాంసుందర్ గురువారం పదవి బాధ్యత స్వీకరించారు మున్సిపల్ ఉద్యోగులు సాదరంగా స్వాగతం పలికి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వక్కాల శ్యాంసుందర్ మాట్లాడుతూ గతంలో మందమర్రి శానిటరీ ఇనస్పెక్టర్ గా విధులు నిర్వహించానని పదోన్నతిలో భాగంగా తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా ప్రమోషన్ రావడం తో సంతోషంగా ఉందన్నారు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పట్టణ ప్రజలు కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి. జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం. సానిటరీ ఇన్స్పెక్టర్ కొమ్ము దేవేందర్. వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. ప్రభాకర్. కనకరాజు. సుధాకర్. నవీన్. రాంబాయి. లావణ్య. రేణుక . ఉపేంద్ర శ్రీకాంత్ మీనేష్. రవీందర్. పవన్ కళ్యాణ్. బిల్ కలెక్టర్ లు వెంకట్రాం శంకర్. ప్రశాంత్ ఉపేందర్. మహేందర్. కరెంట్ సోమయ్య. శ్యామ్. జవాన్లు. వెంకన్న. మురళి మహేష్. నరసమ్మ.మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సైకిల్ పై వెళుతూ సమస్యలు తెలుసుకుంటూ మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొత్త పంథా

## సీఐ ని అభినందిస్తున్న పట్టణ ప్రజలు


మహబూబాబాద్, వార్త బ్యూరో. జూన్ 26



ప్రకాష్ రాజ్ పోలీస్ పాత్ర లో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి సాధారణ మనిషిలా వెళ్లి ప్రజలతో మమేకమై వారి సమస్యలు వింటాడు అదే తరహాలో మహబూబాబాద్ టౌన్ కి కొత్తగా వచ్చిన సీఐ మహేందర్ రెడ్డి పట్టణ సమస్యలు ఆకలింపు చేసుకోవడానికి వినూత్న మార్గాల్లో సైకిల్ పై ప్రయాణిస్తూ పట్టణ ప్రజల అభినందనలు పొందుతున్నారు. బాధ్యతలు తీసుకున్న వెంటనే ట్రాఫిక్ సమస్యను గుర్తించి పట్టణంలో చిందర వందరగా ఉన్న ట్రాఫిక్ ని క్రమబద్ధీకరిస్తూ షాపుల యజమానులకు కూల్ గా సమస్యను వివరిస్తూ ముందుకు సాగారు, అదేవిధంగా పట్టణంలో మరిన్ని సమస్యలను ఆకలింపు చేసుకోవడానికి తెల్లవారుజామున సైకిల్ మీద వెళుతూ పట్టణ ప్రజల సమస్యలు, ముఖ్యంగా సంఘ విద్రోహ శక్తుల ఆటల కట్టడికి ప్రత్యేకంగా ముందుకు సాగుతున్నారు. గురువారం ఉదయం సైకిల్ పై వెళుతూ ప్రజలు టౌన్ సీఐ గుర్తుపట్టని రీతిలో సుమారుగా పట్టణం మొత్తం తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు గతంలో ఎప్పుడు ఏ అధికారి కూడా ఇలా ముందుకు సాగలేదని ఇలాంటి అధికారి రావడం పట్టణంలో శాంతి భద్రతలు ప్రశాంతంగా పరిడవిల్లుతాయని పట్టణ ప్రజలు అభిలాషిస్తున్నారు.

# గిరిజన గ్రామం దబీర్ పేటలో దర్తి అబ జాన్ భాగిదారి అభియాన్ అవగాహనా సదస్సు

## ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్.



తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 26:

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన దర్తి ఆబా జాన్ బాగిదారి అభియాన్ పథకంలో భాగంగా గిరిజన గ్రామాల్లో గిరిజనులు ఆర్థిక స్వావాలంబనా సాధించే ల ప్రభుత్వ పథకాలపై అవగాహన శిబిరాల కోసం డబ్బీర్ పేట గ్రామంలో గ్రామసభ నిర్వహించ డ మైనది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ వివరిస్తూ గిరిజనుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలైన ఆయుష్మాన్ భారత్,పిఎం కిసాన్, జనధన్ ఖాతా పీఎం అవస్ యోజన వంటి సామాజిక భద్రతా పథకాల మీద అవగాహన కల్పించడం జరిగింది, ఈ పథకాలను ఉపయోగి ంచుకొని గిరిజనులు ఆర్థికఅంగ అభివృద్ధి సాధించే విధంగా వినియోగించు కోవాలని తెలపడం అయినది, తదుపరి జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం భోజనం పరిశీలించదమైనది.. దీనిలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పల్లె బాటతో గ్రామాల సమస్యలు పరార్

**కొరిపెల్లి గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న - టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి**



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 25:**
ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోపాలు లేకుండా చేయడానికి సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి ఏర్పాటు చేసుకున్న కార్యక్రమమే పల్లె బాట అని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం పెద్దవంగర మండల పరిధిలోని కొరిపెల్లి గ్రామంలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాల్గొని ఈ సందర్భంగా వారు గ్రామంలోని వివిధ వీధులు, సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మమేకవయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొరిపెల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇది మా పార్టీ పాలనలో గ్రామాలపై చూపుతున్న దృష్టిని ప్రతిబింబిస్తుంది. రోడ్లు, నీటి మిషన్లు, డ్రైనేజీ వ్యవస్థ, హౌసింగ్, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి అంటే మాటల్లో కాకుండా కార్యాచరణలో చూపించాలి. పల్లెబాట కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబం దాకా వెళ్లి వారి సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభిస్తోంది. ఇవి మా పాలనను మరింత ప్రభావవంతంగా మార్చేందుకు తోడ్పడుతున్నాయి. .పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. వారు యువ నాయకత్వం ప్రజలకు ఎంతో నమ్మకాన్ని కలిగిస్తోంది. వారితో కలిసి ప్రతి గ్రామానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజలు సమస్యలు నేరుగా చెప్పగలిగినందుకు హర్షం వ్యక్తం చేశారు..

# విద్యుత్ భద్రత వారోత్సవాలు



**తొవ్వ, నర్సింహులపేట. జూన్. 26**
మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ భద్రత వారోత్సవాలు ఏ.ఈ.,పాండు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భాన్ని ఉద్దేశించి నర్సింహులపేట ఏ. ఈ, పాండు మాట్లాడుతూ కాలనీవాసులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క ఇంటి పరిసరాలలో బట్టలు ఆరవేయడానికి జి.ఐ వైరు వాడరాదని అలాగే పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని విద్యుత్ శాఖ వారికి ఎస్సీ కాలనీ వాసులు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ చలమయ్య ఏ. ఎల్. ఎం, సుధాకర్ ఏ.ఎల్.ఎం, అశోక్ విద్యుత్ శాఖ సిబ్బంది మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పంట పొలాలు, సెలయేర్లే చిన్నారులకు రహదారులు

**బడికి పోవాలంటే రెండు కిలోమీటర్లు నడవాల్సిందే - తాజంగి పంచాయితీ కరకపల్లి గ్రామస్తుల రహదారి కష్టాలు**






**అల్లూరి జిల్లా, చింతపల్లి (తొవ్వ న్యూస్) జూన్ 26 :**
అభివృద్ధి చెందుతున్న నేటి నాగరిక సమాజంలో గిరిజన చిన్నారులు విద్యను అభ్యసించాలంటే ఇన్ని కష్టాలు పడాల..?.. అనిపిస్తుంది కరకపల్లి గ్రామంలో పాఠశాలకు వెళ్లే చిన్నారులను చూస్తే... చదువు కోసం నిత్యం బురదమయంగా మారే దారుల్లో, పంట పొలాల గట్ల మీద, వాగులు, వంకలను దాటుతూ పాఠశాలకు చేరుకోవడం సాహసోపేతమైన ఆ చిన్నారుల దినచర్య. బడికి పోవాలంటే రెండు కిలోమీటర్లు నడవాల్సిందే... అదీ పంట పొలాలు, సెలయేర్ల మధ్యగా, ఇదీ అభివృద్ధి చెందుతున్న నాగరిక సమాజంలో గిరిజన చిన్నారుల దుస్థితి. వివరాల్లోకి వెళితే చింతపల్లి మండలంలోని తాజంగి పంచాయతీ పరిధిలోని కరకపల్లి గ్రామంలో రహదారి కోసం గ్రామస్తులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. గ్రామం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గెమ్మెలి సుమన్, కొర్ర సంతోష్, పాంగి రాము, గెమ్మెలి కృష్ణారావులు మాట్లాడుతూ గ్రామంలో 25 కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్నామని, నిత్యావసరాల కోసం సమీపంలో గొడుగు మామిడి గ్రామానికి రావాలన్న, ఇతర అవసరాల కోసం తాజంగి పంచాయితీ కేంద్రానికి వెళ్లాలన్న తమకు సరైన రహదారి సౌకర్యం లేదని వాపోయారు. గొడుగు మామిడి నుంచి తమ గ్రామానికి రెండు కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టాలని పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకున్న ఫలితం లేదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో, వర్షాకాలంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు. ముఖ్యంగా గ్రామంలో సుమారు 15 మందికి పైగా బడి ఈడు పిల్లలు ఉన్నారని, వారు గొడుగు మామిడిలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు వెళ్లి విద్యనభ్యసించాలంటే ప్రతిరోజూ రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సివస్తోందనీ, ఇది సాధారణ రోజుల్లోనే పెద్ద సవాలు కాగా, వర్షాకాలంలో వారి కష్టాలు వర్ణనాతీతమని వాపోయారు. బురదమయంగా మారే రహదారి, పంట పొలాలు, వాగులు, వంకలను దాటుకుంటూ పాఠశాలకు చేరుకోవడం ఆ చిన్నారులకు ప్రాణసంకటంగా మారుతోందనీ, పాఠశాలకు వెళ్లి తిరిగి వచ్చేంతవరకు దినదిన గండంగా బ్రతుకుతున్నామని తమ గోడు వెలబుచ్చుకున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు తమ గ్రామంపై దృష్టి సారించి రహదారి సౌకర్యం కల్పించాలని ముక్తకంఠంతో గ్రామస్తులు కోరుతున్నారు.

# డ్రగ్స్‌కు యువత బానిస కావొద్దు

**యువత చదువు పట్ల శ్రద్ధ పెట్టి అందరికీ ఆదర్శంగా నిలవాలి**

**సే నో డ్రగ్స్ అంటూ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ - ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించిన**

**శంషాబాద్ డిసిపి రాజేష్ - అడిషనల్ డిసిపి పూర్ణచందర్**




**రంగారెడ్డి శంషాబాద్, తొవ్వ ప్రతినిధి: జూన్ 26,**
డ్రగ్స్ కు యువత బానిస కావొద్దని శంషాబాద్ డిసిపి రాజేష్,అడిషనల్ డిసిపి పూర్ణచందర్, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనీ శంషాబాద్ ఆర్.జి.ఐ ఇన్స్పెక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో శంషాబాద్ పరిధిలోని అన్ని కాలేజీల విద్యార్థులతో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరింరంగారెడ్డి జిల్లాచుకొని ర్యాలీ నిర్వహించగా, సే నో డ్రగ్స్ అంటూ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్, కూరగాయల మార్కెట్ మీదుగా శంషాబాద్ బస్టాండ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డిసిపి పూర్ణచందర్, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిసిపి రాజేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా, చదువు, భవిష్యత్తు పైన శ్రద్ధ వహించాలని కోరారు.శంషాబాద్ జోన్ పరిధిలో అన్ని కాలేజీలలో యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీసులకు విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు, కమ్యూనిటీ పెద్దలు సహకరించాలని కోరారు

# భరత్ చంద్ర ఇంటికి వెళ్లిన కలెక్టర్



**తొవ్వ, జూన్ 26. సంస్థాన్ నారాయణపూర్ :** సంస్థాన్ నారాయణపురం మండలంలోని కంకణాలగూడెం గ్రామంలో భరత్ చంద్ర చారి ఇంటికి వెళ్లి 5000 రూపాయలు నెలకు సరిపడా సరుకులు భరత్ చంద్ర చారి కుటుంబానికి అందజేశారు. ఉన్నత చదువులు చదివి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. నీకు ఎప్పుడు ఏం అవసరం వచ్చినా నాకు చెప్పు అని కలెక్టర్ తెలిపారు

## రెవెన్యూ సదస్సు లో వచ్చిన అప్లికేషన్ల ఆన్లైన్ పక్రియ

## తహసిల్దార్ నంగునూరి .రమేష్



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 26:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భూభారతి సదస్సులు రైతులందరికీ మేలు చేయాలన్న ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ నిర్వహణలో భాగంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతుల ద్వారా మొత్తం అప్లికేషన్స్ 7289 రావడం జరిగింది. ఇట్టి అప్లికేషన్లను ప్రస్తుతం అన్నియు ఆన్లైన్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఆతాదుపరి ప్రభుత్వ ఆదేశాల అనుసారం పరిశీలించ బడుతాయని తాసిల్దార్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్స్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం



**తొవ్వ, నర్సింహులపేట. జూన్. 26**
మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పీ.ఎస్, అదేశాల మేరకు విద్యార్థులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఎస్ ఐ మాలోతు సురేష్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యంతో పాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడినవారు విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితుల్లో అఘత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డ్రాయింగ్ కాంపిటీషన్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సన్మానం



**కొత్తగూడ జూన్ 26 తొవ్వ:**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని ఊట్ల మట్టేవాడ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ హై స్కూల్ లో 2024-25 కు చెందిన 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా ఆర్ భాస్కర్ ఏ టి డి ఓ కొత్తగూడ, స్థానిక అడ్వకేట్ వాసం ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ సన్మానం ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం,వారి కృషిని గుర్తించడం జరుగుతుందని,ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపి,మరింత కృషి చేసేలా ప్రోత్సహిస్తాయని తెలిపారు.విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు.సన్మాన వేడుకలు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసం సారంగపాణి పి జి హెచ్ ఎం, లాలూ శ్యామల వెంకన్న లాలూ ఫుల్ సింగ్ శ్రీనివాస్ వెంకన్న వెంకటయ్య, రవీందర్ రూప్ల వెంకన్న శ్రీరాములు సాంబయ్య, వార్డెన్ వివేకానంద శ్రీకాంత్, ఏఎన్ఎం సరిత పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

### వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 26:.**
పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రురు, పెద్దవంగర, రాయపర్తి, మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని గురువారం పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి నిర్వహించారు . ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సమస్యలు, హామీ ధరల అమలు, విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది..అధికారులను వారు అడిగి తెలుసుకున్న అంశాలు, మండలాల వారీగా రైతుల నమోదు వివరాలు, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు విత్తనాల అందుబాటుపై సమాచారం, అవసరమైన ఎరువుల నిల్వల పరిస్థితి, పంటల ఆధారంగా పరిస్థితి, రైతు మద్దతు ధరల అమలు, గత సీజన్‌లో ఎదురైన సంక్షోభాలు, పరిష్కార చర్యలు, రైతుబంధు, రైతుభీమా వంటి పథకాల అమలులో ఉన్న లోపాల ను వివరిస్తూ అధికారులకు సూచనలు సలహాలు అందించారు పూర్తిగా వ్యవసాయ ఆధారిత మండలాలే. ఇక్కడి రైతులు కాలానికి అనుగుణంగా సాగు పద్ధతులను అవలంబిస్తున్నారు. అందుకే వారికి కావాల్సిన వనరులు, సూచనలు, తగిన మద్దతు సరైన సమయంలో అందించాలి. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలి. విత్తనాలు, ఎరువులు దొరకడం ఆలస్యం అయితే, సీజన్ పూర్తిగా దెబ్బతింటుంది. ఆ కారణంగా రైతు సంక్షోభానికి గురవుతారు. మీరు వ్యవహరిస్తున్న ప్రతి అంశంలో సమయపాలన చాలా ముఖ్యం. ప్రజాప్రతినిధిగా నేనూ ప్రతీ మండల పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకుంటున్నాను. అధికారుల భాగస్వామ్యంతోనే రైతుల ఆకాంక్షలు నెరవేర్చగలం. .సమావేశంలో వ్యవసాయ శాఖాధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న పనులను వివరి ంచారు. ఎమ్మెల్యే గారి సూచనలను గమనిస్తూ, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..ఈ సమీక్ష సమావేశం నియోజకవర్గవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ఎమ్మెల్యే పేరు చెబుతూ దందా చేసేది ఎవరు

**దందా వెనుక సూత్రదారి ఎవరు పాత్రధారులు ఎంతమంది - టోల్ ఫ్రీ నెంబర్ పెట్టేంతవరకు వారి ఆగడాలు పెరిగాయా**

**మానుకోట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల లోగుట్టు**






**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 23:**
మహబూబాబాద్ నియోజకవర్గం గత బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అరాచకం అనుచరుల ఆగడాలు మితిమీరిపోయాయని వారిని ఈ సారి మల్లి గెలిపిస్తే పెను ప్రమాదం అని నియోజకవర్గ ప్రజలు ముకు మూడీగా ఆలోచించి గత అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ను 50 వేల పై చిలుకు మెజార్టీ తో ఎమ్మెల్యే గా గెలిపించారు. కొత్త ఎమ్మెల్యే పాలనా ఎలావున్నా ప్రజల ఇబ్బందులు తగ్గిపోయాయని అందరూ భావించారు కానీ కొత్త సీసాలో పాత సారాయి లా కొంతమంది నాయకులు ఎమ్మెల్యే పేరు చెబుతూ దందాలు చేస్తునట్టు వారిని కట్టడి చేయడానికి ఏకంగా ఎమ్మెల్యేఒక పర్సనల్ నెంబర్ తో బహిరంగ వేదికపై టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం నియోజవర్గంలో చర్చనీయాంశంగా మారింది , మహబూబాబాద్ ఎమ్మెల్యే మొదటి నుంచి సౌమ్యుడు మంచి డాక్టర్ గా గుర్తింపు పొందారు , ఆయన ఆసుపత్రి నడిపించిన సందర్భాల్లో ఏనాడు రోగుల నుంచి వైద్యం కోసం ఇంత కావాలని డిమాండ్ చేయలేదు , వారు ఎంత ఇస్తే అంత తీసుకొని మంచి వైద్యం అందించిన డాక్టర్ గా జిల్లాలో గుర్తింపు పొందారు , అలాంటి అయన రాజకీయాల మక్కువతో ప్రజలోకి వచ్చి సేవ చేస్తున్న సమయంలో అయన పేరును చెడగొట్టడానికి కొంతమంది గల్లీ లీడర్లు తయారు అయి తమ నయా దోపిడీ షురూ చేశారు . మాకు ఎమ్మెల్యే తెలుసు మేము ఎంత చెబితే అంత అంటూ బీరాలు పోతు తమ దందా సాగి స్తున్నారు , భూ పంచాయతీ ల నుంచి మొదలు కొని ప్రతి పనిలో దానిలో తలదూరుం ్తున్నట్టు పనికి కమిషన్ తీసుకుంటున్నట్టు వారి నేతలే చెవులు కోరుకుంటున్నారు . గతం లో జరిగిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంలో ఆయనకి తెలియకుండా కొంత మేర ఆయన జన్మదిన కానుకలు వసూలు చేసినట్టు ఇది ఎమ్మెల్యే కి తెలిసి సదరు లీడరును పద్ధతి మార్చుకోమని వార్నిగ్ ఇచ్చినట్టు కాంగ్రెస్ శ్రేణులు గుసగుసలువినిపిస్తున్నాయ్ .. ఓ లీడర్ ఏకంగా అధికారుల వద్ద తన పరపతి పెంచుకోవడానికి ఎమ్మెల్యే పేరు చెబుతూ సదరు అధికారులను ఇబ్బందులు గురిచేశారని , ఇదే అదనుగా కొంతమంది అధికారులు సహితం ఎమ్మెల్యే కు చెడ్డ పేరుతెచ్చేలా తమ ప్రవర్తన సాగిస్తున్నారు . ఇది ఇలా ఉండగా . సీఎం రిలీఫ్ ఫండ్ లో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడం లో కొంత మంది నేతలు చేతివాటం ప్రదర్శించారు రాజీవ్ యువ వికాసం ఇప్పించడం కోసం నేతలు గ్రామాల్లో కొంత వసూలు చేసినట్టు సమాచారం ఏది ఏమైనా దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెతను గుర్తురేగి కాంగ్రెస్ నేతలు ప్రవర్తహిస్తునాన్రు వీరి ప్రవర్తన ఏ స్థాయిలో ఉండి ఎమ్మెల్యే కు చిరాకు పెట్టరో అర్ధం చేసుకోవచ్చు. ఎమ్మెల్యే పేరుతో దందా సాగిస్తున్న నేతల ప్రవర్తన ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయం వరకు వెళ్లినట్టు సమాచారం ఏది ఏమైనా ఎమ్మెల్యే త్వరగానే గ్రహించి సదరు నేతల పని బట్టడానికి టోల్ ఫ్రీ నెంబర్ పెట్టారు ఇది ఏ మేరకు సఫలీకృతం అవుతుంది వేచి చూడాలి .

# యువత మత్తుకు బానిసలుగా మరొద్దు వరంగల్ పోలీస్ కమిషనర్ నన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జూన్ 26**
యువత మత్తు పదార్ధాలకు బానిసలుగా మరొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్. వీ. ఎస్ కళాశాలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషరేట్ మాదక ద్రవ్యాలను తరిమికొట్టాల్సిన భాధ్యత మనందరి పై వుందని. మత్తు పదార్ధాలకు యువత దూరంగా వుండాలని, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని. యువత డ్రగ్స్ పై




పోరాటం చేయాలని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్ధాలు విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అంది ంచాల ని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడు తూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## గుంజేడు ఆలయంలో బహిరంగ వేలం పాట




**కొత్తగూడ జూన్ 26 (తొవ్వ):**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో వెలిసిన ముసలమ్మ ఆలయంలో నిర్వహించే 2025-26 సంవత్సరమునకు షెడ్యూల్లో చూపిన ప్రకారముగా సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలము ఈ నెల 30 సోమవారం ఉదయం 11-00 గం.ల కు శ్రీ ముసలమ్మ జాతర గుంజేడు దేవస్థానం లో బహిరంగ వేలము నిర్వహించబడునని ఆలయ నిర్వహణ అధికారి జి.శేషగిరి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు,ఫోటోలు, పూజసామాను, తలనీలాల ం,కిరణం, శీతల పానీయాలు అమ్మే హక్కు లైసెన్సు కొరకు వేలములో పాల్గొనదలచిన వారు ఈ నెల 28 న ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు దేవస్థానము వద్ద టెండర్ ఫారము కొరకు రూ.500 చెల్లించి రశీదు పొందాలని అన్నారు.ఈ నెల 30 (సోమవారం) ఉదయం 11-00 గం.ల నుండి మధ్యాహ్నము 12-00 గం.ల వరకు దేవస్థానము వద్ద సీలు వేసిన బాక్స్ ద్వారా షెడ్యూల్స్ స్వీకరించబడును అని అన్నారు.తదుపరి వచ్చిన షెడ్యూల్స్ స్వీకరించ బడవని తెలియజేశారు.

### చిరు వ్యాపారుల సమస్య కలెక్టర్

## దృష్టికి తీసుకెళ్లిన :జెబి శౌరి

**, కొత్తగూడెం జూన్ 26 :**
కూలీలైన్ లో పండ్లు, కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వారిపై సింగరేణి యాజమాన్యం, మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల రోడ్డుపై బిక్షాటన చేసే పరిస్థితికి వచ్చిందని తమ భార్యా పిల్లలకి ఒక ముద్ద అన్నం పెట్టుకునే అవకాశం కల్పించాలని కలెక్టర్ కు చిరు వ్యాపారస్తులతో కలిసి టీపీసీసీ సభ్యులు జేబి శౌరి విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే దీనికి స్పందించి ఈ సమస్యపై ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన అనే విధంగా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

## యువత మత్తుకు దూరంగా ఉండాలి

**, కొత్తగూడెం జూన్ 26** : అంతర్జాతీయ మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలోని 34 వార్డు కూలీలైన్ లో పారలీగల్ వాలంటరీ అమడగాని రాజకుమారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు వాడడం వల్ల జరిగే నష్టాలను వివరిస్తు డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకాన్ని యువత వ్యతిరేకించాలని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఆమె తెలిపారు. ఐయామ్ యాంటీ డ్రగ్ అంటూ వాటికి అలవాటైన వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవ్వడమే కాకుండా ఆరోగ్యాలు క్షీణిస్తాయని వీటి వలన ఎంతో మంది యువత వాళ్ళ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని కాబట్టి విద్యార్థులు యువకులు డ్రగ్స్ గంజాయి మద్యం సిగరెట్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా మీ కుటుంబానికి దేశానికి ఆదర్శంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటరీ బి భారతి, గరిగ భాగ్యలక్ష్మి, బస్తి మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో ఘనంగా

## ఎన్ సీసీ @(NCC A) సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం

**వరంగల్ జూన్ 26**
అబ్బని కుంటలోని ప్లాటినం జూబ్లీ హై స్కూల్ (అగ ఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఇండియా ) (10(%ు)దీఅ%) టెన్ టీ బిఎన్ ఎన్ సీసీ వరంగల్ వారు ఉదయం అసెంబ్లీ సమయంలో ముఖ్యఅతిథిగా( టెన్ టీవీ ఏవో) రవి సునిహారే పాల్గొని (%చీజజ%) ఎన్ సీసీ విద్యార్థులకు (%ూ%) ఏ సర్టిఫికెట్స్ తన చేతులు మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా రవి సునిహారే ప్రసంగిస్తూ విద్యార్థులు ఎన్సిసిలో చేరడం వలన వారు స్వీయ క్రమశిక్షణ,లీడర్షిప్ క్వాలిటీస్ కలిగి ఉంటారని మరియు జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. వారి జీవితం సాఫీగా సాగుతుందని భవిష్యత్తులో విద్యార్థులు అభివృద్ధి పథంలో ప్రయాణిస్తారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పెచే ని, విద్యార్థులను ఎన్ సీసీ లో చేర్పించినందుకు అభినందించినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఉత్తమ్ చటర్జీ, ఎన్సిసి ఆఫీసర్ నవీన్ సన్, సెక్షన్ హెడ్ ప్రసన్న బిదురు, అడ్మిన్ ఆఫీస్ మేనేజర్ సాంబ మూర్తి, అన్వర్ , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు 1200 మంది పాల్గొని విజయవంతం చేశారు.

### భూ సేకరణ, పరిహారం చెల్లింపు

## వాటి పురోగతిపై కలెక్టర్ సమీక్ష

**వరంగల్ జూన్ 26**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పరిధిలో జాతీయ రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ పరిధిలో చేపట్టిన భూ సేకరణ, సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపులు, వాటి పురోగతి పై జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జాతీయ రహదారి నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ, ఇప్పటివరకు ఎంత పరిహారం పెండింగ్ లో ఉంది, ఇప్పటి వరకూ ఎంతమంది రైతులకు పరిహారం అందించారు. భూ సేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతి గురించి జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి, ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలని, రైతులకు పరిహారం అందించాలన్నారు. భూభారతి దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష జిల్లాలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, ఆన్లైన్ చేసిన దరఖాస్తులు, ఎన్ని నోటీసులు ఇచ్చారనే అంశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆర్డీవోల ం,తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షించి వాటి పరిష్కారానికి సంబంధించిన తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.